TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు     తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

**విలేఖరులు కావలెను...**

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 283 | మంగళవారం జూన్ 17 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

# బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం చేసింది

## వాళ్ల తప్పులు సరిదిద్దడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నం





- **రుణమాఫీ:** రైతు రుణమాఫీపై తమ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని రేవంత్ రెడ్డి తెలిపారు.
- **వరి సాగు ప్రోత్సాహం:** గత పాలకులు "వరి వేస్తే ఉరి" అన్నారని, కానీ తమ ప్రభుత్వం వడ్లు పండించిన రైతులకు రూ. 500 బోనస్ ఇస్తుందని చెప్పారు.
- **వ్యవసాయ అభివృద్ధి:** రైతును రాజును చేయడమే కాకుండా వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్ల కోలుకోలేనిదన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వాళ్ల చేసిన తప్పులు సరి చేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని చెప్పారు రేవంత్. రైతులను కాదనుకున్న వారు అధికారంలోకి రాలేరని చెప్పారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. సర్పంచ్ నుంచి సీఎం వరకు ఏ పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు.
18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిది. రైతు రుణమాఫీపై మాట నిలబెట్టుకున్నాం.గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారు. 2లో..

## రైతు భరోసా




- (సోమవారం) రైతు భరోసా నిధులు పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రులతో సమావేశం తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

2లో

## రాష్ట్రంలోని వైద్య కళాశాలలన్నీ పూర్తి వసతులతో పని చేయాలి

- రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.




హైదరాబాద్: రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని 26 మెడికల్ కళాశాలల్లో సదుపాయాలపై ఇటీవల అసంతృప్తి వ్యక్తం చేసిన జాతీయ వైద్యమండలి.. ఈ నెల 18న ఢిల్లీకి వచ్చి వివరణ ఇవ్వాలని వైద్యారోగ్యశాఖ కార్యదర్శి, డీఎంఈని ఆదేశించింది. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ కూడా వర్చువల్‌గా హాజరుకావాలని స్పష్టం చేసింది. 2లో..

# జైలుకు వెళ్లాలని కేటీఆర్‌కు కుతూహలంగా ఉన్నట్లుంది: సీతక్క




**స్థానిక సంస్థల ఎన్నికలకు వారం రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని తాను చెప్పలేదని, వారంలోగా స్పష్టత వస్తుందని మాత్రమే చెప్పానని మంత్రి సీతక్క తెలిపారు.**

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలకు వారం రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని తాను చెప్పలేదని, వారంలోగా స్పష్టత వస్తుందని మాత్రమే చెప్పానని మంత్రి సీతక్క తెలిపారు. కేబినెట్‌లో నిర్ణయం తీసుకోకుండా ఎలా చెబుతానని అన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. " స్థానిక సంస్థల ఎన్నికలపై ఇవాళ స్పష్టత వస్తుందని భావిస్తున్నాను. 2లో..

## ఖాజాగూడలో 27 ఎకరాల భూమి ఆక్రమణపై నలుగురు ఎమ్మెల్యేల పిల్.. హైకోర్టులో విచారణ

- శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ నలుగురు ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, మురళీనాయక్ పిల్ దాఖలు చేశారు.



2లో



2లో

# నన్ను జైల్లో పెడితే విశ్రాంతి తీసుకుంటా: కేటీఆర్

**ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ విచారణ ముగిసింది. ఏసీబీ అధికారులు ఆయన్ను 8 గంటలపాటు ప్రశ్నించారు.**

హైదరాబాద్: ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ ఏసీబీ విచారణ ముగిసింది. ఏసీబీ అధికారులు ఆయన్ను 8 గంటలపాటు ప్రశ్నించారు. కేటీఆర్ సెల్‌ఫోన్‌ను సీజ్ చేసేందుకు అధికారులు ప్రయత్నించారు. అయితే, ఇవాళ విచారణకు సెల్‌ఫోన్ తీసుకురాలేదని కేటీఆర్ చెప్పారు. ఈ-రేసు సమయంలో వాడిన సెల్‌ఫోన్లను అప్పగించాలని కేటీఆర్‌ను అధికారులు ఆదేశించారు. ఈ నెల 18లోపు సెల్‌ఫోన్లను అప్పగించాలని స్పష్టం చేశారు. 2లో..

## ఉపాధ్యాయుడి నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ములుగు డీఈవో

- ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) పాణిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు.

# సంపాదకీయం

## కార్మిక చట్టాల సవరణ ఎవరి ప్రయోజనాల కోసం?

కేంద్రంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్‌కు వత్తాసు పలుకుతూ రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కార్మిక చట్టాలకు సవరణలు చేసింది. కార్మికుల హక్కులకు నష్టం కలిగించడంలో వీరిద్దరిదీ ఒకే వైఖరి అని మరో సారి తేటతెల్లమైంది. అనేక సంవత్సరాలు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలకు తూట్లు పొడుస్తూ పాలకులు ఈ విధానాలు తెచ్చారు. యజమానులు తమ వ్యాపారాలను తేలిగ్గా చేసుకునేందుకు ఈ మార్పులు తెస్తున్నామని కేంద్ర, రాష్ట్ర పాలకులు నిస్సిగ్గుగా చెబుతున్నాయి. దీనిపై ఇక తేల్చుకోవాల్సింది కార్మిక వర్గమే. పోరాడి సాధించుకున్న చట్టాలను తిరిగి ఐక్య పోరాటాల ద్వారానే నిలబెట్టుకోవాలి. కేంద్ర, రాష్ట్ర పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు, విశ్రాంతి, రాత్రి పూట పని చేయించడం తదితర అంశాల్లో చట్టాలకు తూట్లు పొడుస్తూ మార్పులు చేసింది. "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" అమలు కోసం, యజమానులు తమ వ్యాపారాలను తేలిగ్గా చేసుకునేందుకు ఈ మార్పులు తెస్తున్నామని ప్రెస్ మీట్‌లో గౌరవ మంత్రివర్యులు ప్రకటించారు. ఈ సవరణలను పరిశ్రమలు, సంస్థలపై ప్రస్తుతం ఉన్న చట్టాల అమలు వల్ల కలిగే విధానపరమైన భారాన్ని తగ్గించడానికేనని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రకటించింది. తద్వారా తమ పెట్టుబడిదారీ వర్గ అనుకూల ధోరణిని బయటపెట్టారు. ఈ మార్పుల వలన రాష్ట్రంలోని ఫ్యాక్టరీలు, షాపులు, సంస్థల్లో పని చేసే 50 లక్షల మంది కార్మికులు నష్టపోతారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గత 13 సంవత్సరాలుగా షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాల సవరణ చేయకపోవడం వలన వీరంతా ఆర్థిక దోపిడీకి గురవుతున్నారు. ఈ సవరణల ద్వారా మరింత దోపిడీకి గురవుతారు. ఆ మేరకు యాజమాన్యాలు లాభపడతాయి. స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయడం లేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయడం లేదు. వీరెవరికీ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు. దాదాపు 50 లక్షల మందిగా ఉన్న భవన నిర్మాణం, హమాలీ, ఆటో, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు, షాప్ ఎంప్లాయిస్ తదితర అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత సౌకర్యాలు అమలు కావడం లేదు. వీటిని పట్టించుకోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నేడు యాజమాన్యాల సౌలభ్యం కోసం ఈ మార్పులు తేవడం సరైనది కాదు. ఎన్నికల ముందు కార్మిక సంక్షేమం, సామాన్య ప్రజానీకం గురించి మాట్లాడి ఓట్లు వేయించుకున్న తెలుగుదేశ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఈ మార్పులు తెచ్చింది. వీటికి వ్యతిరేకంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సంఘాలకు అతీతంగా కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను తెలపాలి.

ఫ్యాక్టరీల చట్టం సెక్షన్ 54ను సవరించి ప్రస్తుతం విరామంతో సహా ఉన్న 9 గంటల పనిని 10 గంటలకు పెంచాలని క్యాబినెట్ నిర్ణయించింది. ఏపీ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టంలో షాపులకు సంబంధించి సెక్షన్ 9, సంస్థలకు సంబంధించి సెక్షన్ 16ను సవరించి అవసరాన్ని, సీజన్‌ను బట్టి రోజుకు 8 గంటల పనిని 10 గంటల వరకూ పెంచవచ్చన్నారు.

వారంలో పని గంటలు 48 గానే యథాతథంగా ఉంటాయని (రోజుకు 8 గంటలు 6 రోజులు), చెబుతున్నా ఆచరణలో కార్మికుడిపై పని గంటలు, పని భారం పెరుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా అమలవుతున్న రోజుకు 8 గంటల పనిని మార్చే హక్కు ప్రభుత్వానికి లేదు. 8 గంటల పనిని డబుల్ వేతనంతో ఓటి చేయించుకోవాలన్నా కూడా కార్మికుడి రాతపూర్వక ఒప్పందం ఉండాలి. ఇదేదీ లేకుండా రోజువారీ పని గంటల్లో ఏకపక్షంగా పై మార్పులు చేయడం యాజమాన్యాల ప్రయోజనం కోసమే.

ఫ్యాక్టరీల చట్టం సెక్షన్ 55, ఏపీ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టంలో షాపులకు సెక్షన్ 10, సంస్థలకు సెక్షన్ 17లను సవరించి 5 గంటల పని అనంతరం విరామం పొందేందుకు ప్రస్తుతం ఉన్న అవకాశాన్ని 6 గంటల పాటు పని చేసిన తర్వాత మాత్రమే విరామం ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయించింది. ఇది కార్మికుడి ఆరోగ్యానికి నష్టం కలిగిస్తుంది. ఆరోగ్య సూత్రాల ప్రకారం ప్రతి 3 గంటలకోసారి అల్పాహారమో / పూర్తి ఆహారమో / తేనీయాలో తీసుకోవాలి. దాన్ని కూడా ఈ సవరణల ద్వారా నిరాకరించడం అమానుషం.

ఫ్యాక్టరీల చట్టం సెక్షన్ 56లో భోజన విరామం, ముందుగా తెలియని / నిరోధించలేని ఏదైనా అత్యవసర పరిస్థితులలో కార్మికుని 8 గంటల పనిని 10.30 గంటల్లో విస్తరించవచ్చన్న నియమాన్ని సవరించి ఇప్పుడు 12 గంటలుగా మార్చారు. అంటే అంతకు ముందు అవాంతరాలతో కలిపి 2.30 గంటలుగా ఉన్న విరామం ఇప్పుడు 4 గంటలుగా మారుతుంది. అలాగే షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టంలో షాపులకు సంబంధించి సెక్షన్ 11, సంస్థలకు సంబంధించి సెక్షన్ 18లో ఉన్న అన్ని విరామాలతో కలిపి 8 గంటల పనిని 12 గంటల్లో విస్తరించవచ్చన్న నియమం కొనసాగుతుంది. పని గంటలు పెరిగినా విరామాలతో కలిపి 12 గంటలు మించవన్న లేబర్ కమిషనర్ వివరణ అంగీకరించరానిది. ఒకవైపు విరామాన్ని గంట పెంచడం మరియు 8 గంటల పని విస్తరణను మరో 2 గంటలు పెంచడం వలన కార్మికులు నష్టపోతారు. తమ కుటుంబాలతో గడపడానికో / ఇంటి వద్ద విశ్రాంతి తీసుకోవాడానికో వినియోగించాల్సిన కాలాన్ని ఫ్యాక్టరీలో వెచ్చించాల్సి వస్తుంది. ఆ మేర కార్మికులకు మానసికంగా ఇబ్బంది కలుగుతుంది.

గతంలో ప్రతి మూడు నెలలకు 50 నుండి 75 గంటలు అదనంగా కార్మికుని రాతపూర్వక అనుమతితో ఓటి చేయించుకోవచ్చు. ఇప్పుడు ఆ ఓటి కాలాన్ని 144 గంటలకు పెంచారు. దీని వలన కార్మికునిపై పని భారం, పని ఒత్తిడి పెరుగుతాయి. కొత్త వారికి ఉపాధి తగ్గుతుంది. ఈ మేరకు యాజమాన్యాలు లాభపడ్డానికే ఈ ప్రతిపాదన తెచ్చారు.

ఫ్యాక్టరీల చట్టంలోని సెక్షన్ 66 ప్రకారం మహిళా కార్మికులతో రాత్రి 7 గంటల తర్వాత, ఉదయం 6 గంటల్లోపు పని గంటల్లో నియమించకూడదు. అయితే ఈ సెక్షన్ ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ఉందని గతంలో చాలా రాష్ట్రాల్లో హైకోర్టులు కొట్టేశాయి. మహిళలకు కూడా పని ప్రాథమిక హక్కుగా కల్పించాలనే ఉద్దేశంతో కోర్టులు మహిళలకు తగిన భద్రత, రవాణా, ఇతర సౌకర్యాలు కల్పించి వారి అంగీకారంతో రాత్రి షిఫ్టుల్లో పని చేయించుకోవాలని తీర్పులిచ్చాయి. మహిళా సంఘాలు కూడా ఈ పని హక్కుకు మద్దతునిచ్చాయి. 2015, 2022లో డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు తీర్పుకు అనుగుణంగా యజమాని తీసుకోవాల్సిన జాగ్రత్తలన్నీ పేర్కొంటూ సర్క్యులర్‌ను (25.10.2022న) జారీ చేశారు. ఆ నిబంధనల ప్రకారం మహిళా కార్మికులు రాతపూర్వకంగా అంగీకారం తెలపాలి. ప్రసూతి సెలవు నిబంధనలకు లోబడి మాత్రమే పని చేయించాలి. పనికి వచ్చేటప్పుడు, తిరిగి వెళ్లేటప్పుడు ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పించాలి. పని ప్రదేశాల్లో టాయిలెట్లు, మంచినీరు, రక్షణ, తదితర సౌకర్యాలన్నీ కల్పించాలి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. లైంగిక వేధింపుల చట్టం అమలు చేయాలి. కానీ చాలా ప్రదేశాల్లో ఇవేవీ అమలు కాని పరిస్థితి ఉన్నది. ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణే లేదు. పెట్టుబడిదారులకు అనుకూలంగా నయా ఉదారవాద విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర పాలకులు వీటి పర్యవేక్షణకు తగిన యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేయని దుస్థితి నేడు నెలకొంది. ఫ్యాక్టరీల్లో వరుస ప్రమాదాలు జరిగి కార్మికులు, ప్రజలు చనిపోతున్నా పట్టించుకోని పరిస్థితి మన కళ్ల ముందుంది. ఈ నేపథ్యంలో మహిళలకు పూర్తి రక్షణ కల్పించి రాత్రిపూట పని

# రైతు భరోసా

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఇవాళ్టి నుంచే (సోమవారం) రైతు భరోసా నిధులు పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రులతో సమావేశం తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపైనా సీఎం చర్చించారు. జిల్లా ప్రజాప్రతినిధులతో ఇంఛార్జి మంత్రులతో సమన్వయం చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించారు.

పాతబస్తీ మెట్రో కనెక్టివిటీ ప్రాజెక్టుకు రూ.125 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2025-26 బడ్జెట్‌లోనే రూ.500 కోట్లు కేటాయించింది. అందులోనుంచి రూ.125 కోట్లు విడుదల చేస్తూ పరిపాలన అనుమతులు ఇచ్చింది. వేములవాడ అభివృద్ధికి రూ. 25కోట్లు మంజూరు చేసింది.

## ఉపాధ్యాయుడి నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ములుగు డీఈవో

మొదటిపేజీ తరువాయి
ములుగు: ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) పాణిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. ఆయనతో పాటు జూనియర్ అసిస్టెంట్ దిలీప్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు హర్షి వ్యక్తిగత కారణాలతో మూడు నెలలపాటు సెలవులో ఉన్నారు. సెలవులు పూర్తి కావడంతో తిరిగి విధుల్లో చేరేందుకు ములుగు డీఈవో కార్యాలయంలో రిపోర్టు చేశారు. విధుల్లో చేరేందుకు అనుమతి ఇవ్వడానికి ఉపాధ్యాయుడి నుంచి డీఈవో రూ.20వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో ఆయన ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయుడు హర్షి.. డీఈవో పాణినికి రూ.20 వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ ఆధ్వర్యంలోని బృందం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది. డీఈవో, జూనియర్ అసిస్టెంట్‌ను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

## గోదావరి - బనకచర్లపై హరీశ్‌రావు వ్యాఖ్యలు తెలంగాణకు నష్టం: ఉత్తమ్



హైదరాబాద్: గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యల వల్ల తెలంగాణకు నష్టమని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆల్ వాటర్స్ అనే పదం కింద ఏపీ 200 టీఎంసీలు తీసుకోగలదనే హరీశ్‌రావు వాదన తప్పని చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " వరద నీటిని తీసుకోవడానికి ఏపీకి అనుమతి లేదు. చట్టబద్ధం కాదు. లింక్ ప్రాజెక్ట్‌లో పేర్కొన్న 200 టీఎంసీలు బచావత్ ట్రైబ్యునల్ కేటాయించిన నీటిలో భాగం కాదు. గోదావరిలో వరద నీటిని అధికారికంగా నిర్వచించలేదు. లెక్కించలేదు. బచావత్ ట్రైబ్యునల్ గతంలో ఉమ్మడి ఏపీకి 1,480 టీఎంసీలు కేటాయించింది. గోదావరి జలాల్లో తెలంగాణకు 970 టీఎంసీలు ఉన్నాయి. గోదావరి- బనకచర్ల లింక్ ప్రాజెక్టు అన్నింటికీ విరుద్ధం. కృష్ణా జలాల్లో మనకు దక్కాల్సిన వాటాను పొందడంలో భారాస విఫలమైంది." అని ఉత్తమ్ తెలిపారు.

## సెప్టెంబర్ నెల కోటా తిరుమల శ్రీవారి దర్శనం టికెట్లు ఎప్పుడంటే..



సెప్టెంబర్ నెలకు సంబంధించి తిరుమల శ్రీవారి దర్శనం, గదుల కోటా విడుదల తేదీల వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) వెల్లడించింది.

తిరుమల: సెప్టెంబర్ నెలకు సంబంధించి తిరుమల శ్రీవారి దర్శనం, గదుల కోటా విడుదల తేదీల వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) వెల్లడించింది. శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లను జూన్ 18న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఇ-సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం జూన్ 20వ తేదీ ఉదయం 10 గంటలకు వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఇ-సేవా టికెట్లు పొందిన భక్తులు జూన్ 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు డబ్బు చెల్లిస్తే లక్కీడిప్ టికెట్ మంజూరు అవుతుంది.

జూన్ 21 ఉదయం 10 గంటలకు.. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవా టికెట్లు

జూన్ 21 మధ్యాహ్నం 3 గంటలకు.. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా టికెట్లు

జూన్ 23 ఉదయం 10 గంటలకు.. అంగప్రదక్షిణ టోకెన్లు

జూన్ 23 ఉదయం 11 గంటలకు.. శ్రీవాణి ట్రస్టు ఆన్‌లైన్ కోటా టికెట్లు

జూన్ 23 మధ్యాహ్నం 3 గంటలకు.. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి ఉచిత ప్రత్యేక దర్శన టికెట్లు

జూన్ 24 ఉదయం 10 గంటలకు.. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు

జూన్ 24 మధ్యాహ్నం 3 గంటలకు.. తిరుపతి, తిరుమలలో గదుల బుకింగ్

జూన్ 25 మధ్యాహ్నం 3 గంటలకు ఆగస్టు నెలకు సంబంధించి శ్రీవారి సేవ, పరకామణి సేవ, నవీనత సేవ, గ్రూప్ సూపర్‌వైజర్ల సేవల కోటా

శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవాలకు సంబంధించి టికెట్లను కేవలం https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని తితిదే సూచించింది.

## రాష్ట్రంలోని వైద్య కళాశాలలన్నీ పూర్తి వసతులతో పని చేయాలి

మొదటిపేజీ తరువాయి
ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన సీఎం.. కళాశాలల్లో క్షేత్రస్థాయి పరిశీలనకు అధికారులతో కమిటీ వేయాలని ఆదేశించారు. మూడేళ్లలో అన్ని వసతులు సమకూర్చాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని చెప్పారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అనుమతుల వివరాలు ఇస్తే.. కేంద్ర మంత్రి నడ్డాను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు "నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఆప్షనల్‌గా నేర్పించాలి. జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉంది. ప్రతి నెలా మూడో వారంలో వైద్య, విద్య శాఖలపై సమీక్ష ఉండాలి" అని సీఎం దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, రైతుభరోసా, ఇతర అంశాలపై చర్చించారు.

## బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం చేసింది

మొదటిపేజీ తరువాయి
మేం వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నాం.రైతును రాజును చేయడమే కాదు..వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు రేవంత్.

రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. సన్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని చెప్పారు రేవంత్.

సీఎం రేవంత్ రెడ్డి రైతు నేస్తం ప్రోగ్రామ్ ను ప్రారంభించారు. రాజేంద్రనగర్ లోని అగ్రి వర్శిటీలో 1034 రైతు వేదికల నుంచి రేవంత్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు.

## జైలుకు వెళ్లాలని కేటీఆర్‌కు కుతూహలంగా ఉన్నట్లుంది: సీతక్క

మొదటిపేజీ తరువాయి
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నాయి. బీసీలకు రిజర్వేషన్ల అంశంపై ఎలా ముందుకు వెళ్లాలో ఇవాళ స్పష్టత వస్తుందని భావిస్తున్నా.

జైలుకు వెళ్లాలని కేటీఆర్‌కు కుతూహలంగా ఉన్నట్లుంది. కవిత జైలుకు వెళ్లి రాగానే లిక్కర్ కేసుపై దృష్టి మళ్లించేందుకు బీసీలు, మహిళలు, దళితులపై ప్రేమ ఒలకబోస్తున్నారు. సానుభూతి కోసమో, లేదంటే ప్రజలను రెచ్చ గొట్టేందుకో జైలుకు వెళ్లాలని ఆయన భావిస్తున్నట్లున్నారు. ప్రభుత్వం చట్టప్రకారమే నడుస్తుంది. ఎలాంటి కక్షలు లేవు. ప్రభుత్వం కక్ష సాధింపులకే పాల్పడితే.. ప్రభుత్వం రాగానే వాళ్లను జైల్లో వేసే వాళ్లం కదా. కక్షలు, కార్పణ్యాలు భారాస వాళ్లకే ఉంటాయి. సీఎం రేవంత్‌రెడ్డి పౌరుషంతో మాట్లాడితే.. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు" అని సీతక్క విమర్శించారు.

# నన్ను జైల్లో పెడితే విశ్రాంతి తీసుకుంటా: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. "ఈ కార్ రేసింగ్‌పై అసెంబ్లీలో చర్చిద్దామంటే.. రేవంత్ పారిపోయారు. లై డిటెక్టర్ పరీక్షకు కూడా సిద్ధమని చెప్పినా పత్తాలేరు. ఏసీబీ విచారణలో అధికారులు ఉదయం నుంచీ ఒకటే ప్రశ్న తిప్పి తిప్పి అడిగారు. అవినీతి ఎక్కడ ఉందని ఏసీబీ అధికారులనే అడిగాను. పైనుంచి రాసిచ్చిన ప్రశ్నలనే ఏసీబీ అడిగింది. రేవంత్ జైలుకెళ్లారు.. మమ్మల్నీ జైల్లోపెట్టి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారు. నన్ను జైల్లో పెడితే విశ్రాంతి తీసుకుంటా. వందల కొద్దీ కేసులు పెట్టినా.. జైల్లో పెట్టినా భయపడను"అని అన్నారు. ం

## ఖాజాగూడలో 27 ఎకరాల భూమి ఆక్రమణపై నలుగురు ఎమ్మెల్యేల పిల్.. హైకోర్టులో విచారణ

మొదటిపేజీ తరువాయి




హైదరాబాద్: శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ నలుగురు ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, మురళీనాయక్ పిల్ దాఖలు చేశారు. దీనిపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని సర్వే నెంబర్ 119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని ఆక్రమించారన్నారు. సర్వే నెంబర్ మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని చెప్పారు. భూమి విలువ రూ.10 వేల కోట్లు ఉంటుందని తెలిపారు.

రంగారెడ్డి కలెక్టర్ 2023లో నిరభ్యంతర పత్రం జారీ చేయడంతో జీహెచ్ఎంసీ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని న్యాయవాది పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో 8 టవర్లు నిర్మిస్తున్నారని.. ఒక్కో దాంట్లో 47 అంతస్తులు ఉన్నాయని వివరించారు. ఇవన్నీ ఖాజాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని తెలిపారు. మరోవైపు ఓ ప్రేవేటు పాఠశాలకు 150 మీటర్ల పరిధిలోనే రెడీమిక్స్ ప్లాంటు ఏర్పాటు చేశారని చెప్పారు. దీంతో పర్యావరణం కాలుష్యమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని న్యాయవాది వివరించారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని చిక్కుడు ప్రభాకర్ కోర్టును కోరారు. వాదనలు విన్న న్యాయస్థానం.. ప్రభుత్వం, రెవెన్యూ ముఖ్యకార్యదర్శి, రంగారెడ్డి కలెక్టర్, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, హైడ్రాకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 16**

అన్నదాతకు ఆలంబనగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి సూచించారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను అనుసంధానం చేస్తూ నూతనంగా ఆడియో, విజువల్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిన వాటిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభోత్సవం చేశారు. అదేవిధంగా రైతు భరోసా కింద రైతుల ఖాతాలలో మలి విడత నగదు బదిలీకి సీ.ఎం లాంఛనంగా శ్రీకారం చుట్టారు. తొమ్మిది రోజులలో రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం అర్గుల్ రైతు వేదిక నుండి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, ఇతర వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తదితరుల సందేశాలను, ఆదర్శ రైతుల అనుభవాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్థానిక రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతను సాగు రంగానికి అనుసంధానం చేస్తూ, రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమాన్ని చేపట్టిందని, సాగు రంగంలో ఇది సరికొత్త విప్లవానికి ఇది నాందిగా నిలుస్తుందని అన్నారు. తొలివిడతగా 110 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను సమకూర్చడం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా గల 2600 రైతు వేదికలకు దీనిని విస్తరించారని తెలిపారు. జిల్లాలో తొలి విడతలో 31 రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ వసతి ఉండగా, ప్రస్తుతం కొత్తగా మరో 49 రైతు వేదికలలో ఈ విధానం అందుబాటులోకి వచ్చిందని వివరించారు. వీటి ద్వారా రైతులు ప్రతి మంగళవారం నిష్ణాతులైన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులను సంప్రదించి తమ సమస్యలను వారి దృష్టికి తెచ్చి పరిష్కరించుకునే వెసులుబాటు ఏర్పడిందని అన్నారు. ప్రధానంగా పంటల సాగుకు అయ్యే పెట్టుబడిని తగ్గించుకోవడం, నూతన వంగడాల తయారీ, అధిక దిగుబడులను సాధించేందుకు పాటించాల్సిన పద్ధతులపై సలహాలు, సూచనలు, మెళకువలు తెలుసుకునేందుకు రైతు నేస్తం ఎంతగానో దోహదపడుతుందని సూచించారు. నేటి పరిస్థితుల్లో రైతులు సేంద్రీయ వ్యవసాయం, పంట మార్పిడిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రైతాంగాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రూ. 21వేల కోట్ల రుణ మాఫీ చేసిందని గుర్తు చేశారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా రైతాంగానికి రూ. 755.29 కోట్ల మేర లబ్ది చేకూరగా, అందులో అత్యధికంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం రైతులకు రూ. 205 కోట్ల లబ్ది చేకూరిందని హర్షం వెలిబుచ్చారు. రుణమాఫీ ద్వారా జిల్లాలో 25 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందారని అన్నారు. సన్నాలకు బోనస్ చెల్లింపుల్లోనూ నిజామాబాద్ జిల్లా రైతాంగానికి రాష్ట్రంలోనే అత్యధికంగా రూ. 1158.63 కోట్ల చెల్లింపులు జరిగాయని అన్నారు. ఇటీవలే సేకరించిన రబీ ధాన్యానికి సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం రైతుల ఖాతాలలో బోనస్ జమ చేస్తుందని భరోసా కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ప్రతి రైతు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తక్కువ విస్తీర్ణంలో, తక్కువ పెట్టుబడితో ఆధునిక సాగు విధానాలను అవలంబిస్తూ అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, శేఖర్ గౌడ్, సొసైటీల చైర్మన్ లు,వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 16 :**

నిజామాబాద్ జిల్లా పాలనాధికారిగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం జిల్లా న్యాయమూర్తి జీ.వీ.ఎన్.భరతలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనంలోని జిల్లా జడ్జి ఛాంబర్లో ఆమెకు పూల మొక్కను అందించారు. జిల్లా స్థితిగతులపై, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ఇరువురు కొద్దిసేపు చర్చించారు.

# ఇంటర్ సప్లిమెంటరీ లో 57.46% ఉత్తీర్ణత



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 16 :**

నిజామాబాద్ జిల్లాలో 2024 - 25 విద్యాసంవత్సరానికి గాను గత మే నెలలో జరిగిన సప్లమెంటరీ పరీక్షలలో జిల్లాలో 57.46% మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. జనరల్ సెకండియర్ లో మొత్తం 6,497 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 3,733 మంది విద్యార్థులు పాస్ అయి 57.46% ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. అలాగే వోకేషనల్ సెకండియర్ లో మొత్తం 899 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 503 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని మొత్తం 55% మంది ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. అలాగే మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 10,098 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 5,851 మంది విద్యార్థులు పాస్అయ్యారని, 58% ఉత్తీర్ణత సాధించారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు. అలాగే ఒకేషనల్ మొదటి సంవత్సరంలో 1,420 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 903 మంది విద్యార్థులు పాసై 63.59% ఉత్తీర్ణత సాధించారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు. రాష్ట్ర మొత్తం మీద రెండవ సంవత్సరంలో ఉత్తీర్ణత శాతం 20వ స్థానంలో ఉండగా, మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం 26వ స్థానంలో ఉందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. కాగా పరీక్షలకు హాజరైన విద్యార్థులు తమ జవాబు పత్రాలను రీవాల్యుయేషన్, వెరీ వెరిఫికేషన్ చేసుకోవాలనుకునే వారు ఈనెల 17వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు

# ప్రజావాణికి 123 ఫిర్యాదులు

- అర్జీలను సత్వరమే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 16 :**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 123 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్ లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ చేయించడం అభినందనీయం

- ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్ పాలసీ బాండ్ లు అందజేత
- బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు



**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 16 :**

జర్నలిస్టుల భద్రత కొరకు ఇన్సూరెన్స్ చేయించడం అభినందనీయం అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు. టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ పాలసీలు చేయించగా ఆ పాలసీ బాండ్లను సోమవారం రోజు డాక్టర్ రఘు చేతుల మీదుగా జర్నలిస్టులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ ....జర్నలిస్టుల భద్రత కొరకే ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీలు చేయించడం ఎంతో అభినందనీయం అని, ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా ఉన్న విలేకరులకు ప్రభుత్వం ద్వారా కూడా అందవలసిన సహాయ సహకారాల కోసం నేనెప్పుడూ పాటు పడుతా అని డాక్టర్ రఘు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుద్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, అఫ్రోజ్,విజయసాగర్, సభ్యులు ఆదిల్ పాషా, ఆగ సురేష్,ఏసవేని గణేష్ ,ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం పోస్టర్లు ఆవిష్కరణ



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 16 :**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 21న ఉదయం 6.55 గంటల నుండి 8.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్డులో గల శ్రీరామ గార్డెన్స్ లో సామూహిక యోగ సాధన ప్రదర్శన ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని యువజన సంఘాలు, మహిళా మండళ్లు, విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపారస్థులు, క్రీడాకారులు, అన్ని వర్గాల వారు సామూహిక యోగ సాధనలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా ఆయుష్ విభాగం నోడల్ అధికారి డాక్టర్ జె. గంగాదాసు, వైద్యులు తిరుపతి, వెంకటేష్, డీపీఎం వందన, ఫార్మసిస్ట్ ఎన్.పురుషోత్తం, భిక్షపతి, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ ని కలిసిన 7వ బెటాలియన్ కమాండెంట్




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 16 :**

నిజామాబాద్ జిల్లాపోలీస్ కార్యాలయం నందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్యని 7వ బెటాలియన్ కమాండెంట్ పి. సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పువ్వుల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ బెటాలియన్ కమాండెంట్ ని స్వాగతిస్తూ అభినందించారు.

# వీధి బాలలను బడిలో చేర్పించిన డిసిపియు అధికారులు



**బోథ్ (మన వెలుగు) జూన్ 16 :**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో వీధులలో చెత్త ఏరుకుంటూ బడిఈడు వచ్చిన బడికి వెళ్లకుండా ఉన్న వీధి బాలలను డిసిపియు అధికారులు గుర్తించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రాథమిక పాఠశాల ఇచ్చోడలో సోమవారం చేర్పించరు. బాల్యం వీధులపాలై చదువుకోకుండా తిరుగుతూ వారి బంగారు భవిష్యత్తును వృధా చేసుకుంటున్న వారిని గుర్తించి విద్యాశాఖ సహకారంతో పాఠశాలలో చేర్పించరు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ ఎంతో విలువైన భవిష్యత్తు గల బాలలను పాఠశాలలో చేర్పించకుండా వీధులలో వదిలి పెడుతున్న తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లి వారిని హెచ్చరించరు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ డిసిపియు సోషల్ వర్కర్ రవికాంత్ ఓఆర్డబ్లు అశ్విని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆడే అంబరావు, సిఆర్పి శ్యామ్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి పట్టుబడిన ములుగు డీఈవో పాణిని

**ములుగు ప్రతినిధి (మన వెలుగు) జూన్ 16 :**




ములుగు జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయంలో ఏసిబి దాడులు. రూ.20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన జిల్లా విద్యా శాఖ అధికారి పాణిని, మరో సీనియర్ అసిస్టెంట్. కన్నాయి గూడెం మండలం లక్ష్మి పురం లో పనిచేసే ఉపాధ్యాయుడు సిక్ లీవ్ పూర్తి చేసుకొని మళ్ళీ పోస్టింగ్ అడిగితే లంచం అడిగిన అధికారులు.. ఏసిబి రైడ్ తో జిల్లా విద్యా శాఖలో చర్చనీయాంశంగా మారింది.

# గంధ మల్ల రవి ఆత్మహత్యపై విచారణ చేపట్టాలి

## కలెక్టర్ వినతి ఇచ్చిన ఇచ్చిన. బిఆర్ఎస్ నాయకులు.....

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మృతి చెందిన రవి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై పోలీస్ సీనియర్ అధికారులచే సమగ్ర సంపూర్ణ విచారణ చేపట్టాలని నిదాన నీకు తేల్చాలని ప్రజల్లో ఉన్న అనుమానాలను నిగ్గు తేల్చాలని జిల్లా కలెక్టర్ సోమవారం బిఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సైదాపురం గ్రామానికి చెందిన గంధ మల్ల రవి 13/ 6 /25 శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాసంలో అంతస్తులు లోని రేకుల షెడ్డులో ఉరి వేసుకున్నాడని స్థానిక పోలీసులు ప్రకటన చేశారని గంధ మల్ల రవి మరణిస్తే పోలీసులు అతి ఉత్సాహంతో రాత్రికి రాత్రి పంచనామ చేసి 11 గంటలకు భువనగిరి జిల్లా ఆసుపత్రికి ఎందుకు తరలించారని ప్రశ్నించారు పంచనామను ఎవరు నిర్వహించారు తాసిల్దార్ వచ్చి నిర్ణయించాడు అదే పలు అనుమానాలకు భావిస్తుందని రెండు రోజుల క్రితమే మృతుడు సైదాపురం ఇంట్లోనే గ్రామస్తులు తెలుపుతున్నారని అన్నారు. ఆత్మహత్య తీసుకోవాలని భావిస్తే అదే ఇంటిలోనే పాల్పడేందుకు అవకాశం ఉన్న కానీ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారి ఇంటికి వచ్చి ఉరి వేసుకోవడం పలు అనుమానాలకు దారితీస్తుందని అన్నారు. ప్రజల్లో నెలకొన్న అనుమానాలను బహిర్గతం చేయడానికి పై ఉన్నత పోలీసు అధికారులచే విచారణ చేపట్టి నిజాలను నెగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ , ఇమిడి రామిరెడ్డి వాస్పరి శంకరయ్య కురుమ, మాజీ మార్కెట్ చైర్మన్ రవీందర్ గౌడ్ గడ్డమీది రవీందర్ గౌడ్,

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
మంగళవారం జూన్ 17 2025

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ శంకుస్థాపన

**- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి (మనవెలుగు) జూన్ 16 :**
నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం మోపాల్ మండల కేంద్రంలో సోమవారం రోజున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతి రెడ్డి ,డి జి ఎం సాహు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ మోపాల్ మండలానికి నాకు ఎంతో అనుబంధం ఉందని, గతంలో తెలంగాణ ఉద్యమంలో మోపాల్ గ్రామంలో ఉద్యమం చేశానని అన్నారు. ఎన్నికల సమయంలో మోపాల్ మండలానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియను ఏర్పాటు చేయాలని ఆరోజే చెప్పానని అన్నారు. మోపాల్ మండలం ఏర్పాటు చేయడానికి నా కృషి ఎంత ఉందని మోపాల్ గ్రామస్తులకు తెలుసు అని అన్నారు. ఇక్కడ ధర్నాలు ఎన్నో కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. నాకు ఈ ప్రాంతం అంటే నాకు ఎంతో అభిమానం అని అన్నారు. ఎస్బిఐ బ్యాంకు అంటే ఆర్.బి.ఐ బ్యాంకు గుండెకాయ లాంటిదని అన్నారు. 30 కోట్లతో ఈ బిల్డింగ్ నిర్మించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ట్రైనింగ్ సెంటర్ కావాలని అడుగుతున్నారు భవిష్యత్తులో చేసుకుందామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి హామీ ఇచ్చారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఎస్బిఐ బ్యాంకు అడ్మినిస్ట్రేటివ్



భవనాన్ని నిర్మించుకోవడం జరుగుతుంది అన్నారు. 120 సంవత్సరాలు అనుభవం గల ఈ బ్యాంకు మన ప్రాంతంలో బ్రాంచ్ ని స్థాపించడం వల్ల , మోపాల్ ప్రజలకు ఉపాధి కల్పిస్తూ కల్పిస్తుందని, ఇక్కడి ప్రాంత వాసులకు నాలుగ స్థాయి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎస్బిఐ బ్యాంకు అధికారులకు ఎమ్మెల్యే కోరారు. మంచిప్ప ఎస్బిఐ బ్రాంచ్ ను అక్కడి నుంచి తరలిస్తామని అనగా ఆ బ్యాంకు భవనం కోసం ఎమ్మెల్యే కోటా నుండి నిధులు మంజూరు చేసినాను అన్నారు. ఇప్పుడు ప్రస్తుతం మంచిప్ప ఎస్బిఐ బ్యాంకు వ్యవసాయదారులకు, ప్రజలకు రుణాల రూపంలో సహాయం చేస్తున్నది ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. కార్పొరేట్ సంస్థల కొన్ని సి ఎస్ ఆర్ ఫండ్ ను కేటాయించి, గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల కోసం కేటాయించి ఆ గ్రామ అభివృద్ధికి పాటుపడతారని అన్నారు. ఎస్బిఐ అడ్మినిస్ట్రేటివ్ భవనంతో పాటు, మండల రెవిన్యూ ఆఫీసు, పోలీస్ స్టేషన్, మండల ఎంపీడీవో ఆఫీస్, మండల ఎడ్యుకేషన్ ఆఫీస్ వంటి భవనాలు అన్ని ఒకే సముదాయంలో ఉండాలని ఇక్కడనే సిగ్నేచర్ ఇలాంటి భవనాన్ని నిర్మిస్తున్నావని అన్నారు. అలాగే మంచిప్ప ప్రాజెక్ట్ కు సంబంధించి పాత డిజైన్ కు



రాష్ట్ర ప్రభుత్వం అనుమర్తించిందని, వారం రోజులలో ప్రకటిస్తుందని అన్నారు. అంతకు ముందు ఎస్బిఐ డీజీఎం సాహు మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అడ్మినిస్ట్రేటివ్ భవనానికి స్థలం కావాలని అడగగానే రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అనుకూలంగా స్పందించి, రూరల్ నియోజకవర్గంలో ఎస్బిఐ వారు అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, బ్యాంకు బ్రాంచ్ ని స్థాపించడం నాకు ఎంతో సంతోషమని ప్రభుత్వం నుంచి పెను వెంటనే అనుమతులు తీసుకువచ్చారని అన్నారు. మోపాల్ మండల ప్రజలకు, నాయకులకు, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్, బ్యాంకు మేనేజర్, ఆర్డీవో రాజేంద్ర కుమార్, మండల తహసిల్దార్ రామేశ్వర్, కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, పిఎసిసి చైర్మన్లు, గోపాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప్,సతీష్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు మోపాల్ మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 30 వ వార్డు విద్యానగర్ డిసిఎంఎస్ కాంప్లెక్స్ లో ప్రత్యేకపారిశుద్ధ్యపనులు



హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డులో విద్యానగర్ డిసిఎంఎస్ కాంప్లెక్స్ లో సోమవారం రోజున మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య ఆదేశాలతో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ జవాన్ ప్రతాపరాజు ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం జెసిబి మరియు ట్రాక్టర్ బ్లేడుతో తొలగించడం జరిగింది.

# నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**● ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం లోని జోగుగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కోరం కనకయ్య గారు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ మరియు రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారు ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు మేళ తాళాలతో పూల మాలలతో, టపాసులు కాల్చి ఘనంగా స్వాగతం పలికారు, అనంతరం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో కామేపల్లి మండలానికి ఒక గృహం కూడా మంజూరు చేయలేదని రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, చెప్పిన విధంగా ఇందిరమ్మ ఇళ్లను కామేపల్లి మండలానికి 532 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడమైనదని, అన్ని గ్రామాలలో పార్టీలకతీతంగా పేదవారికి ఇండ్లుఇవ్వటం జరిగిందని, వారందరూ





త్వరగా ఇళ్లను నిర్మించుకోవాలని కోరారు, ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ పాలనలో నే అందుతాయని, చెప్పిన విధంగానే సంవత్సరన్నర కాలంలోనే సంక్షేమ పథకాలు ఇవ్వడం జరిగిందని, ధరణిరద్దుచేసి, భూభారతి ప్రవేశపెట్టి, రైతులకు పెద్ద ఎత్తున దీని ద్వారా మేలు జరుగుతుందని పేర్కొన్నారు, త్వరలోనే రాజీవ్ యువ వికాసం, రైతులందరికీ రైతు భరోసా కల్పిస్తుందని, సన్న వడ్లు వేసిన ప్రతి రైతుకి వేసంగి పంటకు అందరికీ కూడా బోనస్ ఇవ్వడం జరిగిందని, ఈరోజు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి, సన్న బియ్యం తో భోజనం కడుపునిండా సంతోషంతో తింటున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్లను ఎంపీటీసీ, జడ్పిటిసిను గెలిపించుకోవాలని నాయకులను కార్యకర్తలను కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, %ళూాజూ% చైర్మన్ లు ధనియా కు హనుమంతరావు, పుచ్చకాయలు వీరభద్రం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ,%జూఖఎం% ఉపాధ్యక్షులు గుజ్జలపూడి రాంబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్ల వేణు, మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్ నాయక్, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు భావు సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, నాయకులు దేవుళ్ళ రామకృష్ణ, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

**- అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**- పేద ప్రజల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 16 :**
మండలం వేంపేట గ్రామం ఎస్.వి.ఎస్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి



చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిర ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు అందులో భాగంగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని తర్వాత చేపట్టితె వారికి 10 వేల 116 రూపాయల బహుమతి అందజేస్తానని జువ్వాడి నర్సింగరావు తెలిపారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో అధికారంలో ఉండి కనీసం గ్రామానికి 10 ఇండ్లను కూడా మంజూరు చేయలేక పోయిందని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు



అందజేయడం జరుగుతుందన్నారు అలాగే పేదవారు కూడా సన్న బియ్యం తో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు బ్లాక్,మండల,కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,తీపిరెడ్డి అంజిరెడ్డి మాజీ జేపీటీసీలు ఆకుల లింగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీలు భూలక్ష్మి,నీల,అంజయ్య, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు ,వార్డ్ ఆఫీసర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

# స్వర్గీయ కంచ కట్టయ్య యాది సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

సైన్స్ మనిషి స్వర్గీయ కంచ కట్టయ్య గారి యాది సభ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సోమవారం రోజు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో కంచ కట్టయ్య యాది సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీర్ల అయిలయ్య గారు పాల్గొని కంచ అయిలయ్య గారితో కలసి,కంచ కట్టయ్య గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఏర్పటు చేసిన సభలో పాల్గొన్నారు. కంచ కట్టయ్య గారు రాసిన నేను




హిందువునా అనే పుస్తకం రాష్ట్రంతో పాటు దేశంలో ఒక చర్చగా మారిందని, కంచ కట్టయ్య గారు ,కంచ అయిలయ్య గారు ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతరని అన్నారు. మూఢ నమ్మకాలు వద్దు సైన్స్ ముద్దు అనే దిశగా ప్రయాణించి అందరికి ఆదర్శంగా ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం ఆయన పేరు మీద పాటశాలను ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థులకు సైన్స్ పైన, ఇంగ్లీషు పైన మంచి అవగాహన కల్పించి ఉన్నత స్థాయి కి తీసుకొని వెళ్ళటం చాలా గొప్పగా ఉందన్నారు. ఈ సందర్భంలో కంచ కట్టయ్య మరణించడం చాలా బాధాకరమన్నారు.కంచ కట్టయ్య గారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# భువనగిరిలో కాకతీయ గ్రూప్స్ స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి పట్టణ కేంద్రంలోని తాత నగర్ లో కాకతీయ స్కూల్ గ్రూప్ ఆఫ్ డైరెక్టర్స్ చైర్మన్ సీతారాం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాకతీయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను సోమవారం స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తీ చేతుల మీదిగా కాకతీయ స్కూల్ ప్రారభించారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోనే విద్యాసంస్థల్లో అత్యుత్తమ సేవలందిస్తున్న కాకతీయ ఎడ్యుకేషనల్ గ్రూప్స్ భువనగిరి



ప్రాంతంలో విద్యార్థుల కోసం మంచి భవిష్యత్తు నిర్మాణం కోసం కాకతీయ విద్యాసంస్థలు నెలకొల్పడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు నూతన సాంకేతిక విద్య సాంస్కృతిక శారీరక మానసిక ఆధ్యాత్మిక దేవాలయాలుగా తీర్చిదిద్దాలని కోరారు. భువనగిరి పట్టణ ప్రాంతం పిల్లలకు మంచి నాణ్యమైన విద్యా అందించాలని కాకతీయ స్కూల్ క్లాస్ రూమ్ లో కూడా చదువుకునే విద్యార్థులకు అన్ని రకాల వస్తువులు మంచి విద్య నైపుణ్యమైన ఉపాధ్యాయులు ఏర్పాటు చేసి విద్యార్థులంతా ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని కాకతీయ పాఠశాల యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గ్రూప్ ఆర్ డైరక్టర్స్ సీతారాం రెడ్డి,రాజేశ్వర్, వెంకట్ రెడ్డి,నరేందర్ బాలరాజు,సంతోష్, శ్రీనివాస్ శర్మ,శశికాంత్

# కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి ప్రజల సమస్యలపై వినతి.

వివిధ ప్రాంతాల ప్రజల సమస్యల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలను,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అర్జీలను



స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 37,జిల్లా పంచాయతీ శాఖ 8, ట్రాన్స్కో 3, జిల్లా పరిషత్ 2, జిల్లా సంక్షేమ శాఖ 2, ఆర్.టి.సి , మున్సిపాలిటీ, ఈ.డి. యం, సర్వే ల్యాండ్స్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ,ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, శానిటేషన్, సీజనల్ వ్యాధులు, మిషన్ భగీరథ, అంగన్వాడీ, భూ భారతి , విద్య సంస్థలు, సంబంధిత శాఖల అధికారులందరూ తమ శాఖల పనుల పై దృష్టి సారించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో ఉన్న మంచి నీటి ట్యాంకర్లను ఎప్పటికపుడు శుభ్రపరచలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల తరగతి గదులలో ప్రతి రోజు శానిటేషన్ కొనసాగించాలన్నారు. డ్రైనేజ్ పైపులు లీకేజీ కాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పాఠశాలలో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు. మండలాల్లో జరుగుతున్న రెవెన్యూ భూ భారతి సదస్సులు ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పచ్చిమట్ల సొంత డబ్బులతో సీసీ రోడ్డు నిర్మాణం

**● కేవలం వారం రోజుల్లో ఇచ్చిన హామీ మేరకు పనులు పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్**

భువనగిరి: మండలంలోని వీరవెల్లి గ్రామంలో ఉన్న కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ సీసీ రోడ్డు పనులను పూర్తి చేశారు. గత వారం రోజుల క్రితం గౌడ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పిలుపు మేరకు గ్రామంలో ఉన్న కంఠమహేశ్వర స్వామి ఆలయంలో దైవ దర్శనం చేసుకుని తన సొంత డబ్బుతో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఆదివారం తన సొంత డబ్బులతో



సీసీ రోడ్డు పనులను ఆయన పూర్తి చేశారు. అలాగే గ్రామంలో పార్టీలకు అతీతంగా ఎక్కడా ఏమైనా ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలోవీరవెల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కల్పనా శ్రీనివాసచారీ గారు, చందుపట్ల మాజీ సర్పంచ్ వల్లందాస్ ఆదినారాయణ గారు, బండసోమారం తాజా మాజీ సర్పంచ్ నానం పద్మ కృష్ణ గారు, వీరవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రేగు శ్రీశైలం, మండల కార్యదర్శి సోకం రాజశేఖర్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు సర్దార్ శ్రీనివాస్, రేగు ముత్తయ్య మరియు వీరవెల్లి గ్రామ గౌడ సంఘం నాయకులు మరియుకాంగ్రెస్పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.



# లండన్‌లో జాన్వీ అందాల విందు

ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.

# మంచు లక్ష్మి

## ఎకిపారేస్తున్న నెటిజన్లు



మోహన్ బాబు ముద్దులు కూతరు మంచు లక్ష్మీ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. హోస్ట్‌గా కెరీర్ తొలినాళ్లలో అదరగొట్టిన మంచు లక్ష్మీ ఆ తర్వాత నటిగా మారింది. వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ ప్రేక్షకులని మెప్పిస్తుంది. ఇదే క్రమంలో హనీరోజ్ మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ తో కలిసి ఓ సినిమా చేసింది మంచు లక్ష్మీ. ఆ సినిమా పేరు మాన్‌స్టర్. ఈ సినిమా సస్పెన్స్ థ్రిల్లర్ గా తెరకెక్కింది. ఈ సినిమాలో మంచు లక్ష్మీ కీలక పాత్ర పోషించింది. అలాగే ఈ సినిమాలో మంచు లక్ష్మీ,హనీరోజ్ లెస్బియన్స్ గా నటించారు. అంతే కాదు ఈ సినిమాలో లక్ష్మీ మంచు, హనీ రోజ్ డీప్ లిప్ కిస్ కూడా ఉంది. ఈ మూవీ క్లైమాక్స్ సీన్ లో లక్ష్మీ మంచు, హనీ రోజ్ లిప్ లాక్ సీన్ ఉండగా, ఇంటిమేట్ సీన్స్ లో ఈ ఇద్దరు రెచ్చిపోయి నటించారు. సినిమా వచ్చి చాలా రోజులే అయినా మరోసారి యూట్యూబ్‌లో ఈ మూవీ సీన్స్ వైరల్ అవుతున్నాయి. ఇక ఇదిలా ఉంటే కరణ్ జోహార్ హోస్ట్ చేస్తూ నిర్మిస్తున్న ఇండియన్ వర్షెన్ ది ట్రైటర్స్ లో మంచు లక్ష్మీ కీలక పాత్రలో కనిపిస్తుంది. ఉల్లు ఫ్లాట్ ఫామ్ బోల్డ్ స్టార్స్ కూడా ఇందులో పాల్గొంటున్నారు. అయితే తాజాగా మంచు లక్ష్మీ ఎంట్రీకి సంబంధించిన ఎపిసోడ్ స్ట్రీమ్ కాగా, అందులో ఓ కంటెస్టెంట్‌తో మంచు లక్ష్మీ గొడవపడింది. రామాయణంలో రాముడు నీటిలో చూస్తూ పైన ఉన్న చేపని విల్లుతో కొట్టాడని వాదనకి దిగింది. దీంతో ఎవరు ఈమె? ఏం మాట్లాడుతుంది అంటూ నార్త్ ఇండియన్స్ మంచు లక్ష్మీకి సంబంధించిన క్లిప్పింగ్‌ని సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ చేస్తున్నారు. ఈవిడ మహాభారత కథని రామాయణంగా మార్చిందని ట్రోల్ చేస్తున్నారు. ఈ వీడియోలో మంచు లక్ష్మీని చూసిన తెలుగోళ్లు కూడా తెగ తిట్టేస్తున్నారు. ఆ అవతారం ఏంది? ఆ కథేంది? పరువు తీస్తున్నావు కదా అంటూ తిట్టిపోస్తున్నారు.

# రాజాసాబ్ టీజర్ విడుదల


## ప్రభాస్ ఫ్యాన్స్‌కు పండగ

రెబల్ స్టార్ ప్రభాస్ 'సలార్', 'కల్కి 2898 ఏడీ' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న తర్వాత మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ చిత్రం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో వింటేజ్ ప్రభాస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని దర్శకుడు మారుతి చాలా బలంగా చెబుతున్నారు. 'ది రాజా సాబ్' నుంచి ఇప్పటి వరకు విడుదలైన స్టిల్స్ చూస్తే అభిమానుల్లో కూడా నమ్మకం బలపడింది. ది రాజా సాబ్ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో రూపొందుతోంది. ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దాదాపు చిత్ర షూటింగ్ పూర్తైనట్టు తెలుస్తుండగా, ఈ మూవీని డిసెంబర్ 5, 2025న విడుదల చేయనున్నట్టు కొద్ది రోజుల క్రితం ప్రకటించారు మేకర్స్ . ఇక చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా కొద్ది సేపటి క్రితం టీజర్ విడుదల చేశారు. ఇది ఫ్యాన్స్ అంచనాలని రెట్టింపు చేసింది. వింటేజ్ ప్రభాస్ ఈజ్ బ్యాక్ అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఇక ఇప్పటి నుండి ఇండియా అంతా 'రాజా సాబ్' మ్యాడ్‌నెస్ చూస్తుంది. ప్రేక్షకులు అందరికీ ఒక విజువల్ ఫీస్ట్. టీజర్ మాత్రం చితక్కొట్టేసింది. ఇన్నాళ్లు వెయిట్ చేసిన దానికి మంచి ప్రతిఫలం దక్కిందని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.ఫ్యాన్స్ ప్రభాస్ ను ఎలా చూడాలనుకుంటున్నారో మారుతి ప్రభాస్ ను అలా



చూపించారు. ట్రైలర్లో చివరి షాట్, డైలాగ్ మాత్రం అందరికీ నచ్చేలా ఉంది.148 సెకన్ల నిడివి ఉన్న ఈ రాజా సాబ్ టీజర్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్, వారితో ప్రభాస్ చేసిన సీన్లు, కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోయింది. ఇక సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అదిరిపోయాయి అనే చెప్పాలి. వీఎఫ్ఎక్స్ కూడా బాగుంది. ఈ టీజర్‌ను అధికారికంగా విడుదల చేయకముందే ఆన్‌లైన్‌లో లీక్ కావడం, మేకర్స్‌కు ఆందోళన కలిగించింది. లీక్ అయిన కంటెంట్‌ను షేర్ చేసే అకౌంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభాస్ అభిమానులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం ఐదు భాషల్లో వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. 41,256 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంతో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ ఈ రికార్డ్ స్థాయి హవేలీ సెట్ ను నిర్మించారట.. భారతీయ సినిమా చరిత్రలో మరే హారర్ మూవీకి ఇంత భారీ సెట్ నిర్మించలేదు. ఈ సినిమాతో ప్రభాస్ క్రేజ్ మరింత పెరగనుందని అంటున్నారు.

# పవన్ కల్యాణ్‌కు డైరెక్ట్ చేయాలని ఉంది : ధనుష్



టాలీవుడ్ స్టార్ హీరో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో సినిమా చేయాలని చాలా మంది టెక్నీషియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బిజీగా ఉండడం వలన సినిమాల సంఖ్య తగ్గించే అవకాశం ఉంది. గతంలో ఆయన కమిటైన మూడు సినిమాలని ప్రస్తుతం పూర్తి చేసే పనిలో ఉన్నాడు పవన్. ఇటీవలే హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాల షూటింగ్ పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం చేస్తున్నాడు. అయితే పవన్ కళ్యాణ్‌ని డైరెక్ట్ చేయాలనే కోరిక తనకి ఉందని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన కుబేర సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో తమిళ స్టార్ హీరో ధనుష్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తెలుగులో నాకు డైరెక్షన్ చేసే అవకాశం వస్తే, పవన్ కళ్యాణ్ సార్‌ను డైరెక్ట్ చేయాలనుంది అని ధనుష్ చెప్పగానే, ఆడిటోరియం మొత్తమూ ఉర్రూతలూగింది. అభిమానులు ఈలలు, కేకలతో జోరుగా స్పందించారు. పవన్ కళ్యాణ్ పట్ల తన అభిమానాన్ని ధనుష్ ఇప్పటికే ఎన్నోసార్లు వ్యక్తం చేశారు. గతంలోనూ "తెలుగులో నాకు ఇష్టమైన హీరో పవన్ కళ్యాణ్" అని చెప్పిన ధనుష్, ఇప్పుడు మరో అడుగు ముందుకేసి, ఆయనని నేను డైరెక్ట్ చేయాలనుకుంటున్నా అని చెప్పడం అభిమానుల్లో ఆనందం నింపింది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న కుబేర సినిమాలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన్నా, నాగార్జున కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. ఈ చిత్ర విజయంపై మంచి అంచనాలే ఉన్నాయి. గత రాత్రి జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు దర్శక దిగ్గజం ఎస్.ఎస్. రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యాంకర్ సుమ తో ధనుష్ చేసిన సరదా సంభాషణ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. . ఒకటో తారీఖు కష్టాలు మీకూ ఉంటాయా అని సుమ ప్రశ్నించింది. ధనుష్ బదులిస్తూ నాకు ఎందుకు ఉండవు, పక్కాగా ఉంటాయి. మీరు రూ. 150 సంపాదిస్తే 200 సమస్యలు ఉంటాయి. నేను కోటి సంపాదిస్తే 2 కోట్ల సమస్యలు ఉంటాయి అని ధనుష్ తెలిపారు. ఇక ధనుష్ నటిస్తున్న కుబేర విజయవంతమైతే, ధనుష్ నుంచి మరిన్ని తెలుగు సినిమాలు రావడం ఖాయం అనే నమ్మకం అభిమానుల్లో నెలకొంది.

# న్యూలుక్‌తో అలరిస్తున్న శివానీ



ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.